## క్లుప్తంగా

### ఎస్పీ రవిప్రకాష్‌కు వినతి



భీమవరంలో ఎస్పీ రవిప్రకాష్‌కు వినతిపత్రం అందిస్తున్న మంగరాజు

సాక్షి, భీమవరం: అత్తిలి మండలం ఆరవల్లిలో మత ప్రచారం చేస్తున్న వారిపై దాడిచేసిన నిందితులను అరెస్టు చేసి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ జిల్లాసభ్యుడు చీకటిమల్లి మంగరాజు ఎస్పీ యు.రవిప్రకాష్‌ను కోరారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రవిప్రకాష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ కేసు విషయంలో పోలీసు ఉన్నతాధికారులు చొరవతీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని మంగరాజు కోరారు.

### మనిషిని తీర్చిదిద్దేది భావవ్యక్తీకరణ నైపుణ్యాలే

సాక్షి, భీమవరం: మనిషిని మనిషిగా తీర్చిదిద్దేది భావవ్యక్తీకరణ నైపుణ్యాలేనని సుందర ఫౌండేషన్ అధ్యక్షుడు జి.సుందరరావు అన్నారు. భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కమ్యూనికేషన్, నాయకత్వ నైపుణ్యాలు అనే అంశంపై నిర్వహించిన అతిథి ఉపన్యాసంలో ఆయన రిసోర్స్ పర్సన్ హాజరై మాట్లాడారు. డిగ్రీ చదువులకు చేరువకాగానే గౌరవనీయమైన మనిషి స్థాయికి చేరడానికి నైపుణ్యాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. అనంతరం సుందరరావును సత్కరించారు. కార్యక్రమంలో పి.అమూల్యరావు, ఎల్.నర్సింహరావు, కాకుమాని శ్రీనివాసరావు, జి.ఉమామహేశ్వరి, పి.భువనేశ్వరి పాల్గొన్నారు.

### మట్టి వినాయక విగ్రహాల తయారీపై శిక్షణ

సాక్షి, భీమవరం: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలే శ్రేష్టమైనవని భీమవరం పొట్టిశ్రీరాములు మునిసిపల్(పీఎస్ఎమ్) గరల్స్ హైస్కూల్ హెచ్ఎం జె.సుధారాణి అన్నారు. శుక్రవారం హైస్కూల్ విద్యార్థులు వినాయక చవితిని పురస్కరించుకుని మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, చెరుకువాడ రంగసాయి, వారణాసి రాధాకృష్ణ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

**కోపల్లెల్లో..**

కాళ్ల: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మట్టి వినాయకుడి విగ్రహాల తయారీపై విద్యార్థులకు పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలలో 125 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్ జూనియర్ విభాగాలుగా పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు మొదటి, రెండు, మూడు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కనకరాజు మట్టి విగ్రహాల వల్ల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుబ్బరాజు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన జగన్‌కే సాధ్యం



కాళ్ల: జక్కరంలో కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేస్తున్న పీవీఎల్, శ్రీనివాసరాజు

కాళ్ల: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాత పార్టీ శ్రీనివాసరాజు స్పష్టం చేశారు. మండలంలోని జక్కరం గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్లు, జగనన్న భూ సురక్ష పథకం కింద పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో కొత్తగా మంజూరైన 25 పింఛన్లు, జగనన్న భూ సుక్ష పథకం కింద మంజూరైన 150 మందికి పట్టాలను అందించారు. ఈ సందర్భంగా పీవీఎల్‌నరసింహరాజు, పాతపాటి శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా ముందు ఉంచాలన్నది సీఎం జగన్‌మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు వేగేశ్న సూర్యనారాయణ రాజు, ఉప సర్పంచ్ కూచిపూడి లక్ష్మీపతిరాజు, ఆలయ చైర్మన్ నంబూరి సతీష్ రాజు, పెనుమత్స మహంకాళి రాజు, పోత్తూరి నాగరాజు, గోగులమండ రవి, నారాయణరాజు, అశోక్, సుందర్ రావు పాల్గొన్నారు.

**ప్రతి కుటుంబానికి సంక్షేమం.**

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో భీమవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నాయకత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని పెదగరువు గ్రామ పంచాయతీకి సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పెన్షన్లను శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎంపీపీ విజయ నరసింహారాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



భీమవరం అర్బన్: పెద్దగరువులో పింఛన్లు అందిస్తున్న నాయకులు

**పాలకోడేరులో..**

పాలకోడేరు: ప్రతి ఆరు నెలలకోసారి అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయడం జగనన్న పాలనలోనే చూస్తున్నామని ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు ( చంటి రాజు) అన్నారు. వేంద్ర అగ్రహారంలో నూతనంగా మంజూరైన పింఛన్లను గురువారం ఎంపీపీ చంటిరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జగనన్నను గెలిపించుకోవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కడలి విజయలక్ష్మి, సచివాలయ కార్యదర్శి కడలి భవాని, నాయకులు సుబ్రమణ్యం, దొరబాబు, రాంబాబు, కుడిపూడి శ్రీను, కేసుబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



పాలకోడేరు: వేంద్ర అగ్రహారంలో లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



మడుగు పోలవరంలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్**

వీరవాసరం: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మడుగు పోలవరం గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొని ప్రతి ఇంటికీ తిరిగి ప్రభుత్వం ఇప్పటివరకు అందించిన సంక్షేమ ఫలాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటుగా ఇవ్వని హామీలను కూడా ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన ఘనత దేశంలో మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. జగనన్న పాలనలో నియోజకవర్గంలో దాదాపుగా 15 వేల మందికి పైగానే ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడంతో పాటుగా ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు వేల నిధులను ఉచితంగా ఇవ్వడంతో పాటుగా బ్యాంకుల ద్వారా మరో 35 వేల వరకూ రుణాలు మంజూరు చేసే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా భీమవరం నియోజవర్గానికి రెండు విడతలుగా సుమారు 42 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయని, నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కూడా కుళాయి కనెక్షన్ ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. తాజాగా దీర్ఘకాలిక సమస్యగా ఉన్న మత్స్యపురి నుంచి వీరవాసరం వరకూ సీసీ, బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.6 కోట్ల నిధులు మంజూరు చేయించి రోడ్ల పనులకు శంకుస్థాపన కూడా చేశామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వేంద్ర వెంకటస్వామి, గూడూరి ఓంకారం, బోణం వెంకట పరమేశ్వరరావు, మల్లులు పాటియ్య, బండి బాలాజి, జొన్నల రాధాకృష్ణ, గొలగాని సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్, వేమన కొండబాబు, పడవల సత్యనారాయణ, బోణం సూర్యచంద్రరావు, తిరుమాని ఏడుకొండలు, కామన నాగేశ్వరరావు, గెద్దం భాస్కరరావు, కోడే అప్పారావు, వీరవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెలాఖరు వరకు ఈ-క్రాప్ నమోదు

ఉండి: సెప్టెంబర్ నెలాఖరు వరకు మాత్రమే పంట నమోదు(ఈ క్రాప్)కు అవకాశం ఉందని రైతులంతా గమనించి పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి బీ సంధ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని చెరుకువాడలో నిర్వహిస్తున్న పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఆమె వెంట వీఆర్‌ఓ ఎస్.చిన్నారావు ఉన్నారు.

### 21 నుంచి దళిత రక్షణయాత్ర

సాక్షి, భీమవరం: మనువాద, మతోన్మాద విధానాలను శరవేగంగా అమలు చేస్తున్న కేంద్రప్రభుత్వానికి నిరసనగా ఈ నెల 21 నుంచి జిల్లా వ్యాప్తంగా దళిత రక్షణయాత్ర చేపడుతున్నట్లు కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు కె క్రాంతి బాబు, జక్కంశెట్టి సత్యనారాయణ చెప్పారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో దళిత రక్షణ యాత్ర కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో బత్తుల విజయకుమార్, బాతిరెడ్డి జార్జి పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి కోసం సమన్వయం అవసరం



ఆకివీడు మండల పరిషత్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ఆకివీడు: పల్లెల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేద్దామని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ కఠారి జయలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఎంపీపీ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యల్ని ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు చర్చించి నిధుల వెసులుబాటును బట్టి ప్రాధాన్యతా క్రమంలో పనులు పూర్తి చేయాలన్నారు. ఎంపీపీ జయలక్ష్మీ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రతీ ప్రజాప్రతినిధి తన బాధ్యతగా చేయించుకోవాలన్నారు. ఎంపీడీఓ కందుల వాణీ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఉన్న సిబ్బందితో ఆయా ప్రజాప్రతినిధులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వ్యవసాయాధికారిణి ప్రియాంక మాట్లాడుతూ మండలంలోని ఈ-క్రాప్ వేగంగా సాగుతుందని పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పార్వతి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన పనులకు పైప్‌లు ఆయా గ్రామాలకు వచ్చాయని చెప్పారు. విద్యుత్ ఏఈ మాట్లాడుతూ మండలంలో రెండు సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి అయిందని చెప్పారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నకుమారి మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నామని చెప్పారు. ఆర్అండ్‌బీ జేఈ శ్రీహరి మాట్లాడుతూ మండలంలో సుమారు రూ. 100 కోట్ల మేర రోడ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. హౌసింగ్ ఏఈ భాస్కరరాజు మాట్లాడుతూ మంజూరైన గృహాల నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు సైదాల సూర్యనారాయణ, కిల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో స్వాతి

కాళ్ల: రాష్ట్రంలో ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని, ప్రతి వ్యక్తిని ఆరోగ్యపరంగా సురక్షితంగా ఉంచే కార్యక్రమమే 'జగనన్న ఆరోగ్య సురక్ష'కార్యక్రమని జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై శుక్రవారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ స్వాతి మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ఈ కార్యక్రమంపై ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నామని వివరించారు. అలాగే 30 నుంచి ప్రతి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తారని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఓ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

**ఉండిలో**

ఉండి: జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో మరింత వినూత్నంగా,ప్రజారోగ్య పరిరక్షణకు కొత్త కార్యక్రమాలు చేపడుతుందని ఎంపీడీఓ ఏవీ అప్పారావు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంద్వారా ఏ గ్రామంలోని ప్రజలయినా అనారోగ్యంతో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను ఈ నెల 30 నుంచి వచ్చే నెల 26 వరకూ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉండి,యండగండి పీహెచ్‌సీల పరిధిలో రెండు టీమ్‌లను సిద్ధం చేసినట్లు తెలిపారు.

### అత్యంత ప్రతిష్టాత్మకంగా రీ సర్వే



వేంద్రలో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ చంటి రాజు

పాలకోడేరు: వందేళ్ల క్రితం భూములు సర్వే జరిగాయని అప్పటినుంచి ఏ ప్రభుత్వం భూములు సర్వే పై దృష్టి పెట్టలేదని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సాహసం చేసి అత్యంత ప్రతిష్టాత్మకంగా రీ సర్వే చేస్తుందని ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు ( చంటి రాజు) అన్నారు. రీ సర్వే పూర్తయిన వేంద్ర వేంద్రఅగ్రహారం గ్రామాల్లో భూ యజమానులకు పట్టాదారు పాసుపుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ షేక్ హుస్సేన్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణ రాజు , ఆర్ ఐ నాగభూషణం నాయుడు, వేంద్ర సర్పంచ్ కడలి నాగేశ్వరి, ఉప సర్పంచ్ భూపతి రాజు సుబ్బరాజు, ఎంపీటీసీ సభ్యుడు పాలా జ్యోతి చిన్నా, కేసుబోయిన వెంకటేశ్వరరావు, దావాల శ్రీను పాల్గొన్నారు.

# ఇంజనీర్స్ లేనిదే అభివృద్ధి లేదు



భీమవరం: డీఎన్నార్ కళాశాలలో ఎలక్ట్రికల్ డీఈఈ అహ్మద్‌ఖాన్‌ను సత్కరిస్తున్న దృశ్యం



ఉండి: ఇంజనీర్లను సత్కరిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు



ఆకివీడు: సచివాలయం-5లో ఇంజనీర్లను సత్కరిస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి

సాక్షి, భీమవరం: ఇంజనీర్స్ లేనిదే అభివృద్ధే లేదని మేథోశక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలందించిన ఘనత ఇంజనీర్లదేనని ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ ఫీర్ అహ్మద్‌ఖాన్ అన్నారు. భీమవరం డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారయణరాజు(బాబు) మాట్లాడుతూ ఇంజనీరుగా, దార్శనికుడిగా, విద్యాప్రదాతగా, నిపుణుడిగా, పారిశ్రామిక ప్రగతి బోదకుడిగా మోక్షగుండం తమ ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. అనంతరం అహ్మద్‌ఖాన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.అంజన్‌కుమార్, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, లయన్ క్లబ్ సభ్యుడు నందమూరి రాజేష్ పాల్గొన్నారు.

**ఆధునిక ప్రపంచానికి ఆద్యులు ఇంజనీర్లు**

ఉండి: ఆధునిక ప్రపంచానికి ఆద్యులు ఇంజనీర్లు అని ఉండి లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేగేశ్న అనంతలక్ష్మీ,కన్నెగంటి రూత్‌కళ అన్నారు.శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ భీమవరం డివిజన్ ఏఈఈ మల్లేశ్వర శ్రీనివాస్ యాదవ్, ఆకివీడు డివిజన్ ఏఈఈ కనుమూరి శ్రీహరిరాజులను క్లబ్ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో రుద్రరాజు నరసరాజు, క్లబ్ ఉపాధ్యక్షులు సత్తి బ్రహ్మారెడ్డి, బుద్ధరాజు సుబ్బరాజు, గాదిరాజు వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

**ఇంజనీర్ల చేతుల్లోనే దేశ భవిష్యత్**

ఆకివీడు: దేశ భవిష్యత్ ఇంజనీర్ల చేతుల్లోనే ఉందని, ప్రగతికి రథ చక్రాలు వంటివారు ఇంజనీర్లు అని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. ఇంజనీర్స్ డే సందర్భంగా స్థానిక సచివాలయం-5లో సచివాలయ ఇంజనీర్లను ఆమె సత్కరించారు. అలాగే లయన్స్ అభయ క్లబ్ ఆధ్వర్యంలో నగర పంచాయతీ ఆవరణలో జరిగిన ఇంజనీర్స్‌డేలో ఏఈ రాజ్‌కుమార్, జెటీఓ ఎండీ. బాబ్‌జన్‌లను చైర్‌పర్సన్ హైమావతి, క్లబ్ అధ్యక్షులు ఎండీ.జక్కీ తదితరులు సత్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండల ఇంజనీర్లను జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు సత్కరించారు. కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, కేశవరావు పాల్గొన్నారు.

### అమ్మవారిని తాకిన సూర్యకిరణాలు

ఆకివీడు: గ్రామ దేవత శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి ని శుక్రవారం సూర్యకిరణాలు తాకాయి. మూలవిరాట్‌తో పాటు అమ్మవారి ప్రధాన విగ్రహాన్ని సూర్యకిరణాలు తాకాయి. శుక్రవారం అమావాస్య సందర్భంగా అన్ని దర్శించుకునేందుకు చిన్న భక్తులకు సూర్య కిరణాల తాకిడి తో ఆనందంలో మునిగిపోయారు.

# పర్యావరణ రక్షణ కోసం మొక్కలు నాటాలి

కాళ్ల: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ హేమలత అన్నారు. ఆకివీడు ఐసీఎస్ ఆధ్వర్యంలో కాళ్ల, జువ్వలపాలెం సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం 'పోషణ్ మహాన్' కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయా అంగన్‌డీ కేంద్రాల్లో మొక్కలు నాటి, పర్యావరణంలో మొక్కల పాత్ర పై విద్యార్థులకు అవగాహన కల్పించి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.

**మోగల్లులో..**

పాలకోడేరు: ఇంటిలో పండించిన కూరగాయలు పండ్ల ద్వారా పోషకాహారాన్ని అందించడం లక్ష్యంగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సిహెచ్ పార్వతి అన్నారు. పోషన్ మహాన్ కార్యక్రమంలో భాగంగా మోగల్లు లో శుక్రవారం అంగన్వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాగలక్ష్మి, దేవి, మంగతాయారు, చంద్ర కుమారి, విమల, జ్యోత్స్న, రాధ, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**వెంపలో...**

భీమవరం అర్బన్: బలవర్ధకమైన పౌష్టికారం తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని హెచ్ఎం సూర్య భగవాన్ రాజు అన్నారు. మండలంలోని వెంప గ్రామంలో శుక్రవారం పౌష్టికాహారం పై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెస్ కెజై సుష్మ, అంగన్‌వాడీ కార్యకర్త ఎస్.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో చిచ్చర పిడుగులు



కరాటే పోటీల్లో స్వర్ణ, సిల్వర్ పతకాలు సాధించిన విద్యార్థులతో పోలీసులు

ఆకివీడు: చదవడం, రాయడంతో పాటు చిన్న పిల్లలకు కరాటే వంటి ఈవెంట్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇప్పించడం ద్వారా సెల్‌ఫోన్లకు పిల్లలు దూరంగా ఉంటారని ఆకివీడు రూరల్ సీఐ సత్యనారాయణ చెప్పారు. ఈ నెల 3న విజయవాడలో జరిగిన 5వ జాతీయ ఓపెన్ కుంగ్ఫూ, కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో విజేతలను స్థానిక ప్రవేటు స్కూల్‌లో శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ చిన్న పిల్లలు, విద్యార్థులు సెల్‌ఫోన్లను తరచుగా చూడటం వల్ల కంటి ధోషాలు పెరుగుతున్నాయన్నారు. అనంతరం కరాటేలో స్వర్ణ, సిల్వర్ పతకాలు పొందిన బెజవాడ తారక్ రామ్, రేవంత్ శౌర్య, చరణ్ తేజ్, భవజ్ఞ, ఉమా మహేశ్వరి తదితర విద్యార్థుల్ని సత్కరించారు. స్థానిక ఎస్ఐ నాగబాబు, కరాటే శిక్షకుడు గంటా శ్రీను, స్కూల్ డైరెక్టర్ వంశీ పాల్గొన్నారు.

### వరిసాగులో డ్రోన్‌లతో లాభాలు

ఉండి: వరిసాగులో డ్రోన్ టెక్నాలజీని వాడిన రైతులు పొందుతారని ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇన్‌చార్జ్ ఎస్ఎప్ఏ మహేష్ అన్నారు. మండలంలోని ఎన్నార్పీ అగ్రహారంలో వ్యవసాయంలో డ్రోన్ వినియోగం, ప్రకృతి వ్యవసాయం అనే అంశాలపై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ ద్వారా 18 రకాల బయోకల్చర్స్,కోడిగుడ్డు,నిమ్మరసం ద్రావణాన్ని డ్రోన్ సహాయంతో 37 ఎకరాల్లో వరిపై స్ప్రే చేశారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ ఇన్‌చార్జ్ రమణమ్మ, సిబ్బంది దుర్గారాజేశ్వరీ, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.